నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 20 ఫిబ్రవరి 2025 పేజీలు 8



## వేసవికి ప్రణాళిక సిద్ధం

- తాగునీటి సౌకర్యాలను మరింత పెంచాలి
- సౌకర్యాలలో ఎటువంటి ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోకూడదు
- వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

వివరాలు 2లో...

# ప్రాణాలతో చెలగాటం

- లైఫ్ జాకెట్లు లేవు.. గజ ఇతగాళ్ళు లేరు
- అధిక ధరలు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న పడవ యాజమాన్యం
- అధికారులకు కాసులు కుమ్మరిస్తున్న వైనం
- ముడుపులు మత్తులో నోరుమెదపని ప్రభుత్వ ఉద్యోగులు

వివరాలు 2లో



## లెక్కలు పక్కాగా ఉండాలి..



- ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా రీసర్వే కొనసాగించాలి
- ప్రతి దశలోనూ చేయాల్సిన పనులపై అప్రమత్తంగా ఉండాలి
- కేతనకొండ గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2



## మత్స్యకారుల సంక్షేమాభివృద్ధికి కృషి చేయాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఎన్నో పథకాలు అమలు
- కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద అమలవుతున్న వివిధ రకాల పథకాల రాయితీలను మత్స్యకారులకు అందించి వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సాయంత్రం ఆయన మత్స్య శాఖ అధికారులతో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద మత్స్యకారుల అభ్యున్నతికి అమలవుతున్న పలు పథకాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఎన్నో పథకాలు అమలు అవుతున్నాయని, వాటిపై వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. బోట్లు, వలలు, మోటార్ ఇంజన్లు, బోట్లలో బయో టాయిలెట్ల ఏర్పాటు, మత్స్య కియోస్క్ మెషిన్ల ఏర్పాటు, ఐస్ బాక్సులు, ఐస్ ప్లాంట్లు, లోతైన సముద్రంలో చేపల వేట యంత్రాలు తదితర యూనిట్ల మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొంత మంది లబ్ధిదారులకు పలు రకాల

మిగతా 2లో...



వైసీపీ హయాంలో..

## విద్యా వ్యవస్థ సర్వనాశనం

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- ఉపాధ్యాయులను వైన్ షాప్స్ ముందు నిలబెట్టిన హీన చరిత గత ప్రభుత్వానిదే
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్

2

(మొదటిపేజీ తరువాయి)

## మత్స్యకారుల సంక్షేమాభివృద్ధికి కృషి చేయాలి

యూనిట్లకు సంబంధించి సబ్సిడీ రాయితీలు ఇంకా రావాల్సి ఉందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత అంశాలపై పైఅధికారులకు తెలియజేసేందుకు లేఖలు సమర్పించాలన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా ఆయా యూనిట్ల మంజూరుకు పూర్తి స్థాయిలో ఆర్థిక చేయుతనిచ్చేలా సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులకు లేఖల ద్వారా తెలియజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ జిల్లా అధికారి నాగబాబు, పలువురు సహాయ సంచాలకులు, మత్స్య అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## మెగా గ్యాస్ పైపులైన్ లీకేజీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో మెగా గ్యాస్ లైన్ పగిలి పోవటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు లోనయ్యారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రైనేజీ పనుల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జేసీబీతో తవ్వకాలు జరుపుతుండగా, ఆ ప్రాంతంలో పైపులైన్ పగిలి పోవటంతో ఒక్కసారిగా గ్యాస్ లీకేజీ అవ్వటంతో ఆ ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పంచాయతీ సిబ్బంది వెంటనే డ్డాగా గ్యాస్ కంపెనీ ప్రతినిధులకు తెలుపగా, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే లైనన్ను నిలుపుదల చేసి తక్షణమే మరమ్మత్తులు పనులు నిర్వహించారు.

## రీసర్వే లెక్కలు పక్కాగా ఉండాలి..



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** సమగ్ర రీసర్వే లెక్కలు పక్కాగా ఉండాలని.. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో సర్వే కార్యకలాపాలు కొనసాగించాలని, ప్రతిదశలోనూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ లక్ష్మీశ బుధవారం ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆన్‌లైన్లో గ్రామానికి సంబంధించి రీసర్వే స్థితిగతులను పరిశీలించారు. గ్రామం పరిధిలో 608 ఎకరాలకు గ్రౌండ్ ట్రూతింగ్ జరిగినట్లు సర్వేయర్లు వివరించగా.. అందుకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. తర్వాత చేపట్టాల్సిన గ్రామ సభలు, గ్రౌండ్ వ్యాలిడేషన్ తదితరాలపై కలెక్టర్ క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా రైతులకు కచ్చితమైన రికార్డులు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రతి రైతుకు వారి పొలాల సర్వే నిర్వహణ విషయాన్ని నోటీసు ద్వారా తెలియజేశారా? లేదా నోటీస్ బోర్డులో సమాచారాన్ని పొందుపరుస్తున్నారా? లేదా? తదితర విషయాలను అడిగారు. రైతులకు ఏవైనా సందేహాలుంటే వారితో మాట్లాడి భూముల రీ సర్వే విషయమై వారికి గల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. గ్రామంలో జరిగే రీ సర్వే కార్యకలాపాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాల్సిందిగా ఆదేశించారు. రీ సర్వేతో రైతులకు ఏవిధంగా కచ్చితమైన కొలతలతో మున్ముందు రికార్డులు అందుబాటులోకి వస్తాయో వివరించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ వై.వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.వరప్రసాద్, విలేజ్ సర్వేయర్లు, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు, గ్రామ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధి హామీ విధుల్లో నిర్లక్ష్యం..

### ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్‌కు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన వీరుళ్లపాడు మండలం, గూడెం మాధవరం ఫీల్డ్ అసిస్టెంట్ (ఎఫ్ఏ) మన్నే సుధీర్ సస్పెన్షన్‌కు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం ఆదేశాలిచ్చారు. గ్రామంలో వేతనదారులకు పనులు కల్పించడంలోనూ సగటు వేతనం విషయంలో జిల్లాలోనే అట్టడుగు స్థానంలో నిలిచినందున, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా విధులకు, సమావేశాలకు హాజరుకానందున క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెన్షన్ ఆదేశాలిచ్చారు. ఈ విషయమై సుధీర్‌కు నోటీసులు కూడా జారీఅయ్యాయి.

# ప్రాణాలతో చెలగాటం

### లైఫ్ జాకెట్లు లేవు.. గజ ఇతగాళ్ళులేరు

### అధిక ధరలు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న పడవ యాజమాన్యం

### అధికారులకు కాసులు కుమ్మరిస్తున్న వైనం

### ముడుపులు మత్తులో నోరుమెదపని ప్రభుత్వ ఉద్యోగులు



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** మండలంలో ముక్త్యాల గ్రామంలో కృష్ణానదిలో పడవకు అనుమతి లేకుండానే ప్రయాణికులను పడవ యజమానులు తరలించడం జరుగుతుంది.ముక్త్యాల నుండి కృష్ణ నది పై నిత్యం పడవలో ప్రయాణం చేసి గుంటూరు జిల్లాలోకి ప్రవేశించాల్సి ఉంటుంది. పడవ మీద ప్రయాణించేటప్పుడు భద్రతా లైఫ్ జాకెట్లు ధరించేలా జాగ్రత్తలు తీసుకోకుండా పడవ నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పడవ వెళ్ళే ప్రతి ట్రిప్ లో ఇద్దరు గజ ఈతగాళ్లు ఉండాలన్న జాగ్రత నిబంధనలను గాలికి వదిలేసి నీళ్లలో పోసిన పన్నీరు లాగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజలు పడవ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొకర దగ్గర నుండి పడవ నిర్వాహకులు అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ప్రజలు పెదవిరుస్తున్నారు. ప్రయాణికులు ప్రయాణించే పడవలో నిబంధనలకు విరుద్ధం గా ద్విచక్ర వాహనం ను కూడా అనుమతి ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పడవ నిర్వాహకులు ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ప్రయాణికుల తరలించడంపై ప్రభుత్వ ఉద్యోగులు నిఘా పెట్టకపోవడం పై సర్వత్ర విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. సురక్షిత ప్రయాణం ప్రక్కన పెడితే ప్రజల ప్రాణాలను పాణంగా పెట్టి ప్రయాణం చేయాల్సి వస్తుందని ప్రజలు అంటున్నారు. పడవ నడిపే అనుమతులు గతంలో కాకినాడ ప్రాంతం పరిధిలో ఉండేదని,ప్రస్తుతం గోవా ప్రాంతం నుంచి అనుమతులు తీసుకోవాలని దానికి ఆలస్యం జరుగుతుందని పడవ యాజమాన్యం దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అధికారులకు కాసులు కుమ్మరిస్తున్న పడవ నిర్వాహకులని ప్రజలు చర్చించుకుంటున్నారు.ముడుపుల మత్తులో అటు పైపు కూడా చూడని ప్రభుత్వ ఉద్యోగులు అని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనుమతి తీసుకుంటే ఎన్టీఆర్ జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వరా అని గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి అంటున్నా ప్రజలు.

# వేసవికి ప్రణాళిక సిద్ధం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వేసవిలో విజయవాడ నగర పాలక సంస్థ వారు కల్పించే సౌకర్యాలలో ఎటువంటి ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోకూడదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం కార్పొరేషన్ ప్రథమ కార్యాలయంలో గల నూతన భవనంలోని సమావేశపు హాల్లో ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని ప్రత్యేకించి తాగునీటి సరఫరాలో కొండప్రాంతాలకి ఎటువంటి లోటు లేకుండా నీటి సరఫరా జరగాలని అన్నారు. అందుకు అనుగుణంగా కావాల్సిన వాహనాలను, వాటర్ ట్యాంకర్లను, సమకూర్చుకోవాలని. జనాభా ఎక్కువగా ఉన్నచోట తాగునీటి సౌకర్యాలను మరింత పెంచాలని, కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ కావలసిన చర్యలను తీసుకోవాలని. గత సంవత్సరంలో మంచి నీటి సమస్యలు ఉన్న ఇల్లులు, ప్రదేశాలను దృష్టిలో ఉంచుకొని ముందుగానే వారికి నీటి సరఫరా అయ్యేటట్టు ప్రణాళికను సిద్ధం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. నగర పరిధిలోగల ప్రాజెక్టులు, పార్కుల నిర్వహణలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రస్తుతం ఉన్న అన్ని బోరులను ఉపయోగంలోకి తీసుకురావాలని, అసిస్టెంట్ ఇంజనీర్లు అందరూ ప్రజలతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకొని వారి ఇబ్బందులను కనుక్కొని, వారికి అన్ని అవసరాలు తీరేటట్టు, ఇబ్బందులు లేకుండా చూసేటట్టు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. విజయవాడ నగర పరిధిలోగల అన్ని ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యటించి ఎటువంటి నీటి లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ లీకేజీలన్నీ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకు పక్కా ప్రణాళికతో తదుపరి నిర్వహించే సమీక్ష సమావేశంలో చర్చించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో సర్కిల్ పరిధిలో గల అసిస్టెంట్ ఇంజనీర్లతో, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో వారు విధులు నిర్వహిస్తున్న వార్డు, ఆ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ఆ సమస్యలను పరిష్కరించే దిశగా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో సూపరిండెంటింగ్ ఇంజనీర్స్ పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో విద్యా వ్యవస్థ సర్వనాశనం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో విద్యా వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక విద్యానికేతన్ విద్యా సంస్థలో డీఎస్సీ అభ్యర్థులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోరుతూ ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దేశ స్వాతంత్రానికి పూర్వం ఏర్పడిన ఎంతో ప్రతిష్టాత్మక, చారిత్రాత్మకమైన ఎయిడెడ్ విద్యాసంస్థలను, నిరుపేద ఎస్సీ కాలనీల్లోని సీ.బీ.సీ.ఎన్.సీ, సీబీఎం స్కూళ్లను రద్దు చేసి, అంగీకరించని వాళ్ళను రాచి రంపాన పెట్టి మహోన్నత సంస్థలను కనుమరుగు చేసిందన్నారు. ఇటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో కూడా గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అనుసరించిన విధానాలతో డ్రాపౌట్స్ గణనీయంగా పెరిగారన్నారు. నాడు–నేడు పేరుతో రంగులు వేసిన అనేక పాఠశాలలు విలీన ప్రక్రియలో మూతబడి ప్రభుత్వ ధనం వృధా కావడంతో పాటు, విద్యారంగానికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యా విధానాన్ని సంస్కరించడంతోపాటు, ఎయిడెడ్ వ్యవస్థను పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత నెలకొందన్నారు. విద్యారంగంలో ప్రైవేటు స్కూళ్ల పాత్రను విస్మరించకుండా వారికి కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్, ఎమ్మెల్సీ ఎన్నికల అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కొమ్మారెడ్డి పట్టాభి రామ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు ఏ మాత్రం పట్టించుకోకుండా ఒక జీవోతో సరిపెట్టి డీఎస్సీ అభ్యర్థులను మోసం చేసిన మోసగాడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి మిమ్మల్ని మోసం చేసిన గత ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు మీరు నిద్రపోలేదని పట్టాభి రామ్ అన్నారు. ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించి సమాజానికి అవసరమయ్యే పౌరులను దేశానికి అందించే ఉపాధ్యాయులను మద్యం దుకాణాల దగ్గర క్యూ లైన్లు సరి చేయడానికి ఉపయోగించిన హీన చరిత్ర గత ప్రభుత్వ పాలకులదని పట్టాభి రామ్ మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్య తీర్చాలని అడిగితే ప్లాంట్ తాలూకా ఎనిమిది వేల ఎకరాలు అమ్మేద్దామనీ సలహా ఇవ్వడం ఎంత దుర్మార్గమో ఆలోచించాలని పట్టాభి రామ్ అన్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళినా ఎవరికీ ఏం ఉపయోగం ఉండేది కాదనీ అసలు ఎందుకు వెళ్ళారు అనే విషయం కూడా బయటకి తెలిసేది కాదన్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు వెళ్ళినా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెళ్ళినా ఒక మంచి పని పూర్తావ్వలన్న ఉద్దేశంతో అహర్నిశలు శ్రమిస్తూనే ఉన్నారని పట్టాభి రామ్ గుర్తు చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, వీటిని కూడా దృష్టిలో పెట్టుకుని ఇవ్వాళ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ న్యాయవాదిగా, విద్యాసంస్థల అధినేతగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగా బహుముఖ ప్రజ్ఞా శాలిగా ఉన్నారని తెలిపారు. ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, గతంలో పది వేల ఓట్లు ఇన్వాలిడ్ అయిపోయాయి కాబట్టి ముందుగానే నమూనా పత్రం చూసి ఓటు ఇన్వాలిడ్ కాకుండా జాగ్రత్తగా ఓటు వేయాలని పట్టాభి రామ్ కోరారు. పట్టభద్రుల తరపున ఏదైనా ధైర్యంగా మాట్లడగలగడమే కాకుండా, చంద్రబాబు దగ్గర మంచి సాన్నిహిత్యం ఉన్న మనిషిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాదుకు మంచి పేరుందనీ ఆయన్ని చట్ట సభకు పంపాల్సిన బాధ్యత తీసుకునే విధంగా మీరు అంతా సహకరించాలని పట్టాభి రామ్ కోరారు. కార్యక్రమంలో అప్సా డెమోక్రటిక్ రాష్ట్ర అధ్యక్షులు గొల్లపూడి మోహనరావు, కరస్పాండెంట్ పండ్రాజు లంకమ్మ ప్రసాద్, కొండవీటి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐటిసిఎక్స్ 2025 సదస్సు 2వ రోజు ఆలయ స్వయం ప్రతిపత్తికి

# సనాతన ధర్మ ఎజెండా కోసం మార్గనిర్దేశనం



విజయవాడ మేజర్ న్యూస్ : తిరుపతిలోని ఆశా కన్వెన్షన్‌లో జరుగుతున్న అంతర్జాతీయ దేవాలయాల సమావేశం, ఎక్స్‌పో (ఐటిసిఎక్స్) 2025లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు నిర్దేశించిన దార్శనికతకు అనుగుణంగా, దేవాలయాలపై ప్రభుత్వ నియంత్రణను తగ్గించడాన్ని సమర్థించడానికి ప్రఖ్యాత రాజకీయ నాయకులు, ఆలయ అధిపతులు ముందుకు వచ్చారు. ఐటిసిఎక్స్ 2025 యొక్క రెండవ రోజు, సనాతన ధర్మ రక్షణ, సాధికారత కోసం పిలుపుకు సాక్షిగా నిలిచింది. భారతదేశం యొక్క సాంకేతిక, ఆధ్యాత్మిక పునరుజ్జీవనను ఆకాంక్షించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యొక్క లక్ష్యాన్ని బిజెపి తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై, విశ్వ హిందూ పరిషత్ జనరల్ సెక్రటరీ జనరల్ మిలింద్ పరాండే పునరుద్ఘాటించారు. జన సమూహ నిర్వహణ కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించడం, డిజిటల్ చెల్లింపు పరిష్కారాలను అమలు చేయడం, సాంప్రదాయ పద్ధతులను పరిరక్షిస్తూ భద్రతా వ్యవస్థలను మెరుగుపరచడంపై సెషన్‌లు దృష్టి సారించాయి. ఎక్సీఐక్స్ 3వ రోజు ఆలయ నిర్మాణ సంరక్షణ, ఆలయ నిర్వహణలో స్థిరమైన పద్ధతులు, సమాజ అభివృద్ధిలో దేవాలయాల పాత్రపై దృష్టి పెట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్ ఈ సదస్సు చివరి రోజున ఇతర ప్రముఖులతో కలిసి పాల్గొంటారు. ముగింపు కార్యక్రమంలో ఆలయ ఆధునీకరణ, సంరక్షణ కోసం ప్రధాన కార్యక్రమాల ప్రకటనలు ఉంటాయి.

# వైభవంగా ప్రతిష్టా పూజలు





చల్లపల్లి మేజర్ న్యూస్ : పాగోలులోని శ్రీకైవల్యాశ్రమ చలాచలబోధోపదేశ మందిర ప్రాంగణంలో శ్రీ కమలాత్మికా సహిత అచలేశ్వర పంచాయతన ప్రతిష్ఠామహోత్సవ పూజలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయం మండప పూజలు, మూలమంత్ర జపములు, దశమహావిద్య మంత్ర అనుష్టానములు, ఊరేగింపు, రుద్రహోమం, దశమహావిద్యా హోమం, సాయంత్రం క్షీరాధివాసం, మూలమంత్ర జప అనుష్టానములు, శ్రీచక్రార్చన, మూలమంత్ర హోమము బలిహరణ, ఆజ్యపూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు విద్యాసాగర్ గురూజీ పర్యవేక్షణలో డా. వడ్లమాని సుబ్రహ్మణ్య అవధాని, కేదారశర్మల నేతృత్వంలో జరిగాయి. ఆలయ ట్రస్ట్ మేకా బంగారుబాబు, వక్కలగడ్డ దుర్గాప్రసాద్ దంపతులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని పూజలు చేశారు.

# తరలిపోతున్న తెల్ల బంగారం



**యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా**

**అధికారమే అండ... రంగు మారిన ఇసుక దోపిడి..**

**జాడ లేని అభివృద్ధి : మాజీ ఎమ్మెల్యే డి వై దాస్ ఆరోపణ**

పామర్రు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ : కృష్ణా నదిలో గుట్టలు గుట్టలుగా ఉన్న తెల్ల బంగారం రోజు రోజుకు తరలి పోతోందని ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా జరిగిపోతోందని పామర్రు మాజీ ఎమ్మెల్యే డివైదాస్ ఆరోపించారు. అధికారమే అండ అన్నట్టుగా వ్యవహారం కృష్ణాజిల్లాలో గుట్టుగా సాగిపోతోందన్నారు. పార్టీల రంగులు మారడం తప్ప దోపిడీ మాత్రం యధావిధిగా జరిగిపోతుందని, అధికారులు నామమాత్రపు చర్యలకు పరిమితమవుతున్నారని, కంటతడుపు చర్యలతో చేతులు దులుపు కుంటున్నారన్నారు. ఎక్కడా అభివృద్ధి జాడలేదని ప్రజల గోడు వినే నాథుడు కరువయ్యారని ఆయన విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఒక పత్రికా ప్రకటనను డి.వై.దాసు విడుదల చేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఇసుక అక్రమ రవాణా ఇష్టారాజ్యంగా జరుగుతోందని, అధికార అండతో రంగు మారిన ఇసుక దోపిడీని ప్రజలు నేడు చూస్తున్నారని డివై దాస్ పేర్కొన్నారు. జిల్లాలో ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గంలో పరిధి నిర్ణయించుకుని ఆయా ప్రాంతాల్లో గల క్వారీల నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక పాలసీని అమల్లోకి తెచ్చారని, ఈ పాలసీ అమలు సక్రమంగా లేకపోవడంతో ఎట్టకేలకు 15 రోజుల నుంచి దానిని నిలిపివేశారని ఆయన తెలిపారు. తాజాగా ప్రభుత్వం టెండర్లు పిలిచి కాంట్రాక్టర్ ద్వారా ఇసుక అమ్మకాలకు శ్రీకారం చుట్టబోతోందని, ఈ ప్రక్రియ అమలు కోసం గత 15 రోజుల నుంచి క్వారీల ద్వారా ఇసుక రవాణా అధికారికంగా నిలిపి వేశారన్నారు. అయితే అనధికారికంగా ఇసుక రవాణా రేయింబవళ్లు జరుగుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు ఎవరికి వారు తమ పరిధిలోగల క్వారీలను పంచుకొని ఆయా క్వారీల ద్వారా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, ముఖ్యంగా పామర్రు నియోజకవర్గంలో ఈ అక్రమ ఇసుక రవాణా వ్యాపారం మూడు లారీలు ఆరు టిప్పర్లుగా సాగుతోందన్నారు. పామర్రు నియోజకవర్గంకు ఎగువన విజయవాడ వైపు ఆయా నియోజకవర్గ నాయకులు, దిగువున దివిసీమ వైపు అవనిగడ్డ నియోజకవర్గ నాయకులు ఈ దందా నిర్వహిస్తుండగా పామర్రు నియోజకవర్గ పరిధిలోగల దాదాపు అర డజను రీచ్ ల ద్వారా పామర్రు తో పాటు గుడివాడ నియోజకవర్గ నాయకులు వాటాలు వేసుకొని ఇసుకను దండుకుంటున్నట్టు ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నా రన్నారు. గత పదిహేనేళ్లుగా ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని పామర్రు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం తాజాగా కూటమి ప్రభుత్వంలో అదే బాటలో పయని స్తుందనే ఆరోపణలు నియోజకవర్గ వ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయన్నారు. గత వైసిపి పాలనలో ఆ పార్టీ నేతలు పామర్రు, గుడివాడ, మచిలీపట్నం నియోజక వర్గ నాయకులు కుమ్మక్కై ఇసుక దోపిడీకి పాల్పడగా, వారు నిర్మించిన రీతిలో ఇప్పుడు కూటమి నేతలు ఏకమై దండుకుంటున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయన్నారు. తోట్లవల్లూరు మండలం రొయ్యూరు క్వారీని ఏకంగా గుడివాడ నియోజకవర్గ నాయకులకు అప్పగించడం, అలాగే అదే మండలంలో గల మిగిలిన నాలుగు, ఐదు రీచ్ లతో పాటు పమిడిముక్కల మండలంలో గల లంకపల్లి క్వారీని పామర్రు నియోజకవర్గ నాయకులు పంచుకుతింటున్నట్టు నియోజకవర్గ ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటున్నారని డి వై దాసు తెలిపారు.

అదేమిటని ఎవరైనా అడిగితే ఎన్నికల్లో కోట్ల రూపాయలు తాము ఖర్చు చేశామని ధీమాగా చెప్పడంతో ఎదుటివారు నోరెత్తే పరిస్థితి కానరావడం లేదన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి మాస్తే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉందన్నారు. తన హయాంలో అనగా 2009- 2014 మధ్య జరిగిన అభివృద్ధి మినహా మరే విధమైన అభివృద్ధి పామర్రు నియోజకవర్గంలో కానరాకపోవడం జనమెరిగిన సత్యం గా ఉందన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. తోట్లవల్లూరు మండలంలో లంక గ్రామాలకు విముక్తి కలిగిస్తూ పాముల్లంక వద్ద కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే ఐలూరు వాటర్ ప్రాజెక్టు ద్వారా నియోజక వర్గంలో మిగిలిన మండలాలకు త్రాగునీరు సరఫరా చేయాలన్నారు. తన హయాంలో మొవ్వ మండలం తో పాటు పామర్రు మండలంలో కొన్ని గ్రామాలకు ఐలూరు ప్రాజెక్టు ద్వారా మంచినీరు సరఫరా చేశామన్నారు. ఇంకా పామర్రు మండలం తో పాటు పెదపారుపూడి మండలానికి ఈ ప్రాజెక్టు ద్వారా త్రాగునీరు సరఫరా చేయాల్సి ఉందన్నారు. అలాగే వీటితోపాటు ప్రజలకు అవసరమైన కనీస అవసరాలు తీర్చడానికి నాయకులు చిత్తశుద్ధితో పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే డి వై దాస్ హితవు పలికారు.

## గెలాక్సీ ఏ06 5జిని విడుదల చేసిన సామ్‌సంగ్ ఇండియా




విజయవాడ మేజర్ న్యూస్ : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్ సంగ్, గెలాక్సీ ఏ06 5జిని విడుదల చేసినట్లు ప్రకటించింది. ఇది సరసమైన ధరకు అద్భుతమైన 5జి అను భవాన్ని అందిస్తుంది. అత్యంత సరసమైన బడ్జెట్లో గెలాక్సీ ఏ సిరీస్ 5జి స్మార్ట్‌ఫోన్‌గా, గెలాక్సీ ఏ06 5జి వినియోగదారులకు దాని విశ్వసనీయ పనితీరు, మన్నికతో గరిష్ట విలువను అందించడానికి రూపొందించబడింది. గెలాక్సీ ఏ06 5జి భారత దేశంలోని అన్ని రిటైల్ అవుట్‌లెట్‌లలో, సామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లలో, అలాగే ఇతర ఆఫ్‌లైన్ ఛానెల్‌లలో, బహుళ స్టోరేజ్ వేరియంట్‌లలో అందుబాటులో ఉంటుంది. 64జిబి నిల్వతో 4జిబి రామ్ వేరియంట్ కేవలం రూ. 10499 నుండి ప్రారంభ ధరతో గెలాక్సీ ఏ06 5జి నలుపు, బూడిద, లేత ఆకుపచ్చ మూడు రంగుల్లో వస్తుంది. ప్రత్యేక ఆవిష్కరణ ఆఫర్‌గా, కస్టమర్‌లు కేవలం రూ. 129వద్ద సామ్‌సంగ్ కేర్ ప్లస్ ప్యాకేజీతో ఒక సంవత్సరం స్క్రీన్ ప్రొటెక్షన్ ప్లాన్‌ను పొందవచ్చు.

## ఫ్లిప్‌కార్ట్ టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

విజయవాడ మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్‌లలో ఒకటైన ఫ్లిప్‌కార్ట్ ఈ సంవత్సరం ఫ్లిప్‌కార్ట్ టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025 (టిపిఎల్ 2025) యొక్క మొదటి ఎడిషన్‌ను ఫిబ్రవరి 20వ తేదీ మధ్యాహ్నం నుండి ప్రారంభించనుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. టిపిఎల్ 2025, సరసత లభ్యత పట్ల ఫ్లిప్‌కార్ట్ యొక్క నిబద్ధతను కొనసాగిస్తుందని అదే సమయంలో ప్రయాణంలో వినోదం కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తుందన్నారు. ఈ ఎడిషన్ అగ్రశ్రేణి టాబ్లెట్‌లపై పరిశ్రమ ప్రముఖ డీల్‌లను అందిస్తుందని, దీని వలన వినియోగదారులు తమ బడ్జెట్‌ను పెంచకుండా వారి పరికరాలను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు అన్నారు. "స్క్రీన్ బడా, సీన్ బడా" అనే నేపథ్యంతో, వినోదం, విద్య, ఉత్పాదకత టాబ్లెట్ అమ్మకాలకు కీలకమైన డ్రైవర్లు అని టిపిఎల్ 2025 హైలైట్ చేస్తుందని, ఓటిటి స్పోర్ట్స్ స్ట్రీమింగ్ వినియోగాన్ని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. 2023, 2024లో ప్రధాన క్రికెట్ సీజన్లలో టాబ్లెట్ శోధనలు 16–18 శాతం పెరిగాయని ఫ్లిప్‌కార్ట్ డేటా చూపిస్తుందని, ఈ ట్రెండ్‌ను గుర్తించి, టిపిఎల్ 2025 రాబోయే క్రికెట్ ఈవెంట్‌లతో సమానంగా ఉండేలా వ్యూహాత్మకంగా షెడ్యూల్ చేయబడిందన్నారు. వినియోగదారులకు మెరుగైన వీక్షణ అనుభవం కోసం ప్రీమియం టాబ్లెట్‌లకు ప్రాప్యత ఉండేలా చూసుకుంటుందన్నారు. ఫ్లిప్‌కార్ట్ యొక్క టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025లో సామ్‌సంగ్, లెనోవో, యాపిల్, రియల్ మీ, వన్ ప్లస్, రెడ్ మీ, ఎంఐ, పోకో,, ఇన్ఫినిక్స్ వంటి అత్యధికంగా అమ్ముడైన బ్రాండ్‌లు ఉంటాయని తెలిపారు. ఇవి కస్టమర్‌లకు విభిన్న ఎంపికలను అందిస్తాయని, టాబ్లెట్‌లపై విభిన్న తరహా రాయితీలు అందిస్తామని తెలిపారు.

## ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ల నిర్వహణపై అవగాహన



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య నిర్వహణ, ఎస్ డబ్ల్యు పిసి షెడ్ల నిర్వహణ, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయు ఆవశ్యకతను తెలియజేస్తూ ఈరోజు గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి విజయ సారథి గుడ్లవల్లేరు మండలంలోని మెడికల్ ఆఫీసర్లు, వ్యవసాయ అధికారి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఇ, వెటర్నరీ డాక్టర్లు, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎపిఎం, ఎపిఓ, వెలుగు సిబ్బందితో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ సదస్సులో పారిశుద్ధ్య నిర్వహణ, ఎస్ డబ్ల్యు పిసి షెడ్ల నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట గురించి సమావేశంలో పాల్గొన్న వారందరికీ శిక్షణ ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ టి.విజయ సారధి, మండల వ్యవసాయ అధికారి ఎల్. సునీల్, వెటర్నరీ డాక్టర్లు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ పట్ల కనీస అవగాహనలేని ఎమ్మెల్యే మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో శాసన మండలి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందంటూ విమర్శించడాన్ని వైసీపీ యువనేత గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో బడుగు,బలహీన వర్గాలకు చెందిన పిల్లలు ఎక్కువగా వెళ్లే ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ తరహా స్కూల్స్ గా మార్చి విద్యా వ్యవస్థలో నూతన విద్య విధానాన్ని తీసుకొచ్చి, మొట్ట మొదటి సారిగా భారత దేశం లోనే ఆంధ్ర ప్రదేశ్ కు విద్యలో మొదటి స్థానాన్ని తీసుకొచ్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డి దని,కానీ సీనియర్ రాజకీయ వేత్త అయి ఉండి వాస్తవాలను వక్రీకరించి విమర్శలు చేయటం సరికాదన్నారు.ఇలా మాట్లాడటం వల్ల వారికి విద్యా వ్యవస్థ పట్ల కనీస పరిజ్ఞానం కూడా లేదని తెలుస్తుందని గౌతమ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కార్పెట్ పరుస్తుంటే,ప్రశ్నించే పార్టీలో ఉండి ప్రశ్నించలేక గత ప్రభుత్వం పై అర్థంలేని విమర్శలు చేయటం తగదన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వం శాసన మండలి ఎన్నికల్లో ఓటు అడగలేక ఇండిపెండెంట్ అభ్యర్థులకు సైతం భయ పడుతూ డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతూ ఇలాంటి అర్థం లేని విమర్శలు చేయటం తగదని గౌతమ్ అన్నారు.విద్యా వ్యవస్థ పై గత ప్రభుత్వ పనితీరు, కూటమి ప్రభుత్వ పనితీరు పై మీడియా సమక్షంలో ఆధారాలతో కూడిన బహిరంగ చర్చకు బుద్ధ ప్రసాద్ సిద్ధమేనా అంటూ గౌతమ్ సవాల్ విసిరారు.

## కంచికచర్ల, పరిటాలలో పొలం పిలుస్తోంది



**కంచికచర్ల ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ :** కంచికచర్ల, పరిటాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు పంట నమోదు ఆవశ్యకత గురించి తెలియజేశారు. సబ్సిడీ అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్ గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య నమోదు చేయటం జరుగుతుంది అని సూచించారు. రైతు సంఖ్య నమోదు కు 25 ఫిబ్రవరి చివరి తేదీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు డాక్టర్ ఐకె శ్రీనివాస్, మండల వ్యవసాయ ఆధికరి కె. విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు చంద్రశేఖర్, హనేష్ పాల్గొన్నారు.

# నదీ పరివాహకంలో వ్యాపార కార్యకలాపాలపై న్యాయపోరాటం చేస్తాం

**అక్రమ కట్టడాలకు వ్యతిరేకంగా కూడా ఉద్యమ కార్యాచరణకు సిద్ధం**

**జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరసా సురేష్**



**విజయవాడ మేజర్ న్యూస్ :** కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడంపై జైబీమ్ రావు భారత్ పార్టీ న్యాయపోరాటానికి దిగుతుందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరసా సురేష్ అన్నారు. బుధవారం విజయవాడ మునిసిపల్ కమీషనర్‌కు జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరసా సురేష్, అధికార ప్రతినిధి వై కొండలరావు విజ్ఞాపన పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కృష్ణా నదీ పరివాహక ప్రాంతాన్ని పాలకులే చెరబడుతున్నారు. కంచె చేను మేసినట్లు పరమ పవిత్రమైన పద్మావతి నది ఘాట్ ను కమర్షియల్ కార్యకలాపాలకు వేదిక గా మార్చారు. రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలు,విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారుల అండతో ప్రకాశం బ్యారేజ్ కి తూర్పు అభిముఖంగా ఉండే పద్మావతి ఘాట్‌ను కొందరు యదేచ్ఛగా వ్యాపార కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు. కోట్లాది రూపాయలు దండుకుంటున్నారు. పుష్కరాల సమయంలోనూ, ప్రతి ఏటా భవానీ మాలల సమయంలోనూ పవిత్ర స్నానాలను ఆచరించే పద్మావతి ఘాట్ ను హోటల్ వ్యాపార కార్యకలాపాలతోను, హోటల్ వ్యర్థాలను కృష్ణా నదిలోకి వదులుతూ నదిని అపవిత్రం చేస్తున్నారు. ఏడు సంవత్సరాల నుంచి యదేచ్ఛగా సాగుతున్న ఈ కార్యకలాపాలను కూటమి ప్రభుత్వం మరో ఐదేళ్ల పాటు పొడిగించేందుకు ప్రయత్నం చేయడం ఇప్పుడు వివాదాస్పదంగా మారుతోంది. హోటళ్ల పేరుతో పద్మావతి ఘాట్ లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడమే కాకుండా నదిలోకి కూడా యదేశ్చగా దిగుతున్నారు. పద్మావతి ఘాట్ లో ఏర్పాటు చేసిన ఈ హోటళ్ల నుంచి మెట్ల మీదుగా నదీ లోకి దిగకుండా ఎలాంటి బారికేడ్లు ఏర్పాటు చేయలేదు. దీంతో రాత్రి సమయాలలో సైతం కొందరు హోటళ్లకు వచ్చిన వారు నదిలోకి దిగుతున్న పరిస్థితి ఉంది. నదిలోపలికి, ఇసుక తిన్నెల మీదికి దిగే వారికి ఇబ్బంది లేకుండా లైట్లు కూడా ఏర్పాటు చేశారు. కొందరు యువతీ, యువకులు రాత్రి సమయాలలో ఇసుక తిన్నెల వైపునకు వెళ్లడం ప్రమాదకరంగా కూడా మారుతోంది. మహిళలు, యువతుల భద్రతకు ముప్పు వాటిల్లితే ఎవరూ బాధ్యత వహిస్తారు? ఆయన ప్రశ్నిచారు. సమాచార హక్కు చట్టం ద్వారా కొంత సమాచారం సేకరించామని, పద్మావతి ఘాట్ లో కమర్షియల్ యాక్టివిటీస్ పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని ఆ పార్టీ నాయకులు చెప్పుతున్నారు. పూర్తి ఆధారాలతో చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ బెంచ్ లో ఫిర్యాదు చేయబోతున్నామని జేబీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరసా సురేష్ వెల్లడించారు. ఈ -3 హోటళ్ల కార్యకలాపాల నిమిత్తం జెఎఎయన్ సంస్థకు లీజును కొనసాగించవద్దని, ప్రస్తుత లీజును కూడా రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పద్మావతి ఘాట్ లో కమర్షియల్ యాక్టీవిటీకి లీజును కొనసాగిస్తే ప్రజాందోళనలకు దిగుతామని హెచ్చరించారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో ఇతర చోట్ల కూడా అక్రమ కట్టడాలకు వ్యతిరేకంగా కూడా తమ పార్టీ ఉద్యమ కార్యాచరణకు సిద్ధమౌతుందని ప్రకటించారు.

# ఇళ్ళ నుండి సేకరించే చెత్తను సంపద కేంద్రాలకు మాత్రమే తరలించండి



**పమిడిముక్కల ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుని సంపద కేంద్రాలకు తరలించాలని ఎండిఓ డి. వెంకటేశ్వరరావు సూచించారు. పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో ఎండిఓ వెంకటేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. కొన్ని గ్రామాల్లో చెత్తను సంపద కేంద్రాలను తరలించకుండా ఒకచోట గుట్టగా పోసి తగలబెడుతున్నారని ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఇకపై అటువంటి పనులు చేయకుండా సిబ్బందికి హెచ్చరికలు జారీ చేయాలన్నారు. గ్రామ కార్యదర్శులు స్వీయ పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికప్పుడు తడి చెత్త, పొడి చెత్త ను ఇళ్ల నుండి వేరువేరుగా సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశం లో మండలంలోని గ్రామ కార్యదర్శులు టి.వి. రమణ, టీవీఎస్ ఆర్కే ప్రసాద్, ఎం ఎస్ వి కే ప్రసాద్, స్వామి, లక్ష్మి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి స్థానిక జవ్వారుపేట సెంట్రల్ లో అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ చత్రపతి శివాజీ యొక్క వీరత్వాన్ని మహిళలను తల్లిగా గౌరవిస్తూ అప్పటివరకు జయించిన రాజుల భార్యలను చరబట్టి హింసించి మానభంగాలను చేసే ముస్లిం మతోన్మాదుల కంఠాలను కత్తిరిస్తూ హిందూ సామ్రాజ్య వైభవాన్ని చాటుతూ హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన హిందూ హృదయ సామ్రాట్ జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అయోధ్య నాగలింగం రామచంద్రరావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెరువులు బుచ్చిరాజు బిజెపి కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి టిడిపి 25వ డివిజన్ ఇంచార్జ్ బొడ్డు శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు హేమంత్ భవాని,శంకర్, అవినాష్, మారుతి శివ రవితేజ నాయుడు, దుర్గారావు,అభినందన, ఈశ్వర్ కృష్ణ,మరియు బిజెపి మండల అధ్యక్షులు రామారావు,మాదిరెడ్డి వెంకట సతీష్,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు.



ఆర్కే అధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**గుడివాడ, మేజర్ న్యూస్ :** బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆర్కే అధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతిని సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్కే మాట్లాడుతూ కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తి మారాట యోధుడు భారతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. భవాని మాతని ఆరాధ్య దైవంగా పూజిస్తూ దేశ ప్రజలను సంతోషంగా పరిపాలించి, శత్రు దేశాలను గడగడలాడించిన ఏకైక వ్యక్తి చత్రపతి శివాజీ అన్నారు. అలాంటి మహానుభావుడిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరూ దేశా కోసం పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంగడాలు సతీష్, శీలం శంకరరావు, రవి, దివితేజ, బోనం గోపిక, రీటా, పండు, జ్యోతి, చరణ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



భారతీయ జనతా పార్టీ నందిగామ కార్యాలయంలో...

**నందిగామ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ నందిగామ కార్యాలయంలో బుధవారం హిందూ సామ్రాజ్య వీరుడు చత్రపతి శివాజీ మహారాజు జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ కన్వీనర్. తొర్లికొండ సీతారామయ్య మాట్లాడుతూ మన భారతదేశానికి అక్రమ దారులు ఎంతమందో వచ్చి మన భారతదేశాన్ని ఆక్రమించి మన సంపదను దోచుకెళ్లి మతం మార్పిడి జరుగుతున్న ఆ రోజుల్లో హిందుత్వాన్ని నిలబెట్టి చిన్న వయసు నుంచి గోవధను జరగకుండా ఆపి మన భారతదేశం హిందూ సామ్రాజ్య దేశంగా నిలబెట్టిన మహావీరుడు చత్రపతి శివాజీ అని కొని ఆడారు మనమందరం కూడా హిందువులుగా ఉన్నాము అంటే ఆ రోజుల్లో చత్రపతి శివాజీ మహారాజ్ ఆయన కొడుకు శంబాజీ చేసిన త్యాగాల ఫలితమే మన హిందూ దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కొ కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు, మీడియా ఇంచార్జ్ బండారు కేదార్నాథ్ శర్మ, తూరరి కృష్ణ, యర గొర్ల లక్ష్మణ్, ఊటుకూరు సత్యనారాయణ, బాదర్ల ఆంజనేయులు, విసం రాఘవ, చలమాల కృష్ణ, మోర్ మోరి శివ, విష్ణు, పబ్బతి ప్రసాదు, కేతేపల్లి ప్రసాదు, చిట్టెం వెంకటనారాయణ, విజయ్, నకరికంటి వెంకటేశ్వరరావు, సిద్ధాంతి రమేష్, అమర్ లింగాచారి, పబ్బతి సీతారామ గుప్త, చవట నాగేశ్వరరావు, కొప్పు మురళి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి ఆలపాటి గెలుపునకు కృషి చేయండి

### జనసేన పార్టీ సమన్వయకర్త బండి రామకృష్ణ పిలుపు





**పామర్రు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ శ్రేణులతో ఎమ్మెల్సీ మచిలీపట్నం పార్లమెంట్ సమన్వయకర్త బండి రామకృష్ణ బుధవారం సమావేశం నిర్వహించారు. కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలికి పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి విస్తృత ప్రచారం నిర్వహించాలని ఈ సందర్భంగా రామకృష్ణ పార్టీ శ్రేణులను కోరారు. పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, జనసైనికుల విస్తృతస్థాయి సమావేశం నియోజకవర్గ, మండల, వివిధ స్థాయిల నాయకుల సమక్షంలో జరిగింది. ఈసమావేశంలో బండి రామకృష్ణ మాట్లాడుతూ పామర్రు నియోజకవర్గంలో 6,400 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, ప్రతి ఓటు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు నమోదు అయ్యేలా జనసేన పార్టీ శ్రేణులు బిజెపి, టిడిపి శ్రేణులను సమన్వయ పరుచుకుని పట్టభద్రుల కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని జనసేన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ పట్టభద్రుల ఎన్నికల సమన్వయకర్తగా నా సహకారం అన్నివేళలా ఉంటుందని జన శ్రేణులకు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర, జిల్లా, మండల, నియోజకవర్గ జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## ఆలపాటికి ఓటు వేసి గెలిపిద్దాం

### ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

**కృత్తివెన్ను ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ :** పట్టభద్రుల ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కోరారు. బుధవారం మండల పరిధిలోని నిడమర్రు పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే కాగిత పట్టభద్రుల వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం బలపరిచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును ఆలపాటి కి వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఒడుకు తులసీరావు, ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, డిసి వైస్ చైర్మన్ బొర్రా ఏడుకొండలు తెలుగుదేశం పార్టీ నాయకులు బస్వాని బంగార్రాజు, చెన్నకేశవ రావు, దాసరి బాల యేసు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ఆలపాటిని గెలిపించాలంటూ

## దేశం నాయకుల విస్తృత ప్రచారం

**పామర్రు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా పామర్రు లోని ఓటర్లను కలిసి కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి గెలిపించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచార నిర్వహించారు. పామర్రు లో మండల విద్యాశాఖ కార్యాలయం, పోలీస్ స్టేషన్, రైతు సేవా కేంద్రం, వ్యవసాయ మార్కెట్ కమిటీ తదితర ప్రభుత్వ కార్యాలయాలకు తెలుగుదేశం నాయకులు తిరిగి ఆలపాటికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఓటు వేసే విధానంపై వారికి అవగాహనను కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిపాటి లక్ష్మీ దాసు, పానుగంటి సందీప్, తెలుగు యువత నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే పామర్రు టౌన్ బాపూజీపేటలో తెలుగుదేశం నాయకులు వీరంకి వెంకటేశ్వరరావు, జన్ను శోభన్ బాబు తదితరులు ఇంటింటికి తిరిగి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఓట్లు వేయాలంటూ ప్రచారం నిర్వహించారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి





**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 27న జరుగు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయడం ద్వారా న్యాయవాదుల పక్షాన శాసనమండలిలో వినిపించుటకు తనకు అవకాశం ఇవ్వవలసినదిగా.. న్యాయవాదుల సమస్యల పరిష్కరానికి బాటలు వేయవలసిందిగా విజయవాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అరిగల శివరామ ప్రసాద్ (రాజా) విజ్ఞప్తి చేసారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు నేతృత్వం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకై రాజీ లేని పోరాటం చేస్తానన్నారు. అదేవిదంగా ప్రజలకు సుపరిపాలన అందించడంలో సాయశక్తిలా కృషి చేస్తానని అన్నారు. శాసన మండలిలో కానీ, ప్రభుత్వ పరంగా గానీ న్యాయవాదుల పక్షాన ఏ కార్యక్రమం అయిన ముందుండి నడిపిస్తారని అన్నారు.నాకు మద్దతు ఇచ్చి విజయం చేకూర్చాలని బార్ అసోసియేషన్ సభ్యులను బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు,సెక్రటరీ సంతోష్ ని ఆయన కోరారు.అనంతరం కోర్టు మినిస్టీరియల్ ఉద్యోగులను కలసి మొదట ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కొనకళ్ళ నారాయణ

**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు– కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కాంక్షిస్తూ బుధవారం మండలంలో బంటుమిల్లి గ్రామంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి కృష్ణ–గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఓటు కలిగిన పట్టభద్రులు అందరు తమ ప్రథమ ప్రాధాన్యత ఓటు 1 అంకె వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, వల్లభనేని అనుదీప్ కోరారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**కంచికచర్ల ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా–గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పిలుపు నిచ్చారు. బుధవారం అమృత సాయి ఇంజనీరింగ్ కాలేజ్, గొట్టుముక్కల జిల్లా పరిషత్ హై స్కూల్, కంచికచర్ల ఉషోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సంస్కృతి, దీక్ష,విజయరాణి కాన్వెంట్‌లో అధ్యాపకులు, ఉపాధ్యాయులను కలసి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిశీలకులు గుడివాడ మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వర్ రావు, కూటమి నేతలతో కలిసి ఓటును అభ్యర్థించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులు డోర్ టు డోర్ తిరుగుతూ పట్టభద్రులను నేరుగా కలుస్తూ ఆలపాటికి తొలి ప్రాధాన్యత ఓటును 1 అంకెపై వేసి గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం చేశారు. ఓటు నమోదు చేయించటం ఎంత ముఖ్యమో, ఆ ఓటర్ పోలింగ్ బూత్ కి వెళ్లి ఓటు వేసే విధంగా కూడా చూడటం కూడా అంతకంటే ముఖ్యమన్నారు. సార్వత్రిక ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు వ్యత్యాసం వుంటుందన్నారు. ఓటర్లకు తొలి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ (డిజిటల్ అగ్రికల్చర్ మిషన్) చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 12 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యు ఐ డి)ఫార్మర్ రిజిస్ట్రీ రైతులకు అందుబాటులోకి తీసుకువస్తుంది. కావున మచిలీపట్నం మండలంలోని సొంత భూమి కలిగిన రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ బుక్ / 1బి ఆధార్ కార్డు లింక్ చేయబడ్డ మొబైల్ నెంబర్ తీసుకొని మీ గ్రామ రైతు సేవ కేంద్రంలో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వచ్చే పథకాలు (పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ, రాయితీలు పంటల బీమా, పంట ఋణాలు) వివిధ పథకాలు సేవలు పొందుటకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని తెలియచేయుచున్నము. కావున ప్రతి సొంత భూమి కలిగిన రైతు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా మీ గ్రామ పరిధిలోని రైతు సేవ కేంద్రం లో నమోదు చేయించుకోవాలని తెలియజేస్తున్నాము.



## హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ రూ.5వేలు సాయం

**గూడూరు మేజర్ న్యూస్ :** మల్లవోలు గ్రామానికి చెందిన పోలవరపు రాము 36 సంవత్సరాలు అనే వ్యక్తి లివరకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ మంగళగిరిలో ఉన్న ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మంగళ వారం చనిపోయాడు. బుధవారం మల్లవోలులో అంత్యక్రియలు జరిగాయి అంత్యక్రియలు నిమిత్తం మల్లవోలుకు చెందిన హెల్పింగ్ హాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ 5000 రూపాయలు అందజేసింది ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్ ముద్దినేని వెంకటేశ్వరరావు పోలవరపు వీరబాబు సూరిబాబు తదితర హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులతో కమిషనర్ రమణ బాబు సమీక్ష



**నందిగామ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ నందిగామ కార్యక్రమంలో భాగముగా కమీషనర్ వారు పురపాలకసంఘ కార్యాలయంలో పట్టణం వద్ద వ్యాపారము నిర్వహించు కొబ్బరి బొండాలు, పూల షాపులు, అరటి కాయల వ్యాపారం వారితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యాపారదారులు వారి యొక్క షాపుల యందు ఉన్న నిరూపయోగంగా ఉన్న చెత్తను వారి సొంత వాహనంలో పురపాలకసంఘం వారు ఏర్పాటు చేసిన డంప్ యార్డుకు తరలించవలసినదిగా తెలియచేసినందున తదుపరి వ్యాపారస్తులు కమీషనర్ వారిని పురపాలకసంఘం వారే ప్రతి రోజు సేకరించుటకు ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు.కమీషనర్ వారు వ్యాపారస్తులకు చెత్తను ప్రతి రోజూ ఉదయం 5.30 ని,ల నుండి 7.00 గం,ల వరకు పట్టణంలో చెత్తను సేకరించుటకు ఉపయోగించు ట్రాక్టర్‌లో చెత్తను వేయవలసినదిగాను ఆదేవిధంగా ప్రతి వ్యాపారస్తుడు కూడా చెత్తను సేకరించుటకు యూజర్ ఛార్జీలు ప్రతి నెలా ముందుగా చెల్లించి తగు రశీదు పొందవలసినదిగా తెలియచేసియున్నారు. ఆదేవిధంగా పట్టణంలో పారిశుధ్యంను మెరుగుపరచుటకు సహకరించవలసినదిగా తద్వారా స్వచ్ఛ నందిగామ గా మార్పు చేయుటకు దోహదపడగలరని తెలియచేశారు. ఈ సమీక్షా సమావేశంలో కమీషనర్ ఇ.వి. రమణ బాబు,టి. గురునాధం, శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రెటరీస్ సిబ్బంది పాల్గొవాలని తెలిపారు.

## వివిధ విభాగాల్లో గుర్తింపు పొందిన వారిని అభినందించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ జిల్లాకు మంచి పేరుతో పాటు గుర్తింపు తీసుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుండి అవార్డు అందుకున్న ముంతాజ్ బేగం, రిపబ్లిక్ డే సందర్భంగా డిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలవద్ద వీణవాదంతో ప్రశంసలు పొందిన అప్పికట్ల దీప్తి, రాజస్థాన్ లో జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మూడు పతకాలు సాధించిన తోట విజయకుమారిలను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం కలెక్టరేట్లో శాలువాలు, జ్ఞాపిక లతో ఘనంగా సత్కరించారు.

# చల్లపల్లిలో బర్డ్ ఫ్లూపై అవగాహన సమావేశం




**చల్లపల్లి మేజర్ న్యూస్ :** బర్డ్ ఫ్లూపై ఎలాంటి అపోహలకు తావులేదనీ, కృష్ణా జిల్లాలో బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవనీ, కోళ్లు ఆరోగ్యంగా ఉన్నాయని, ప్రజలు చికెన్, కోడిగుడ్లను ధైర్యంగా తినవచ్చని జిల్లా పశుసంవర్ధశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చిననరసింహులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్, జాతీయ కోడిగుడ్ల సమన్వయ సంఘం, కృష్ణాజిల్లా లేయర్స్ రైతుల వెల్ఫేర్ అసోసియేషన్, జిల్లా పశుసంవర్ధకశాఖ, రెవెన్యూశాఖల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో బర్డ్ ఫ్లూపై బుధవారం మధ్యాహ్నం అవగాహన సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న జేడీ మాట్లాడుతూ, జిల్లాలో 27 లక్షల కోళ్లు ఉన్నాయనీ, బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవన్నారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తిచెందకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో, ప్రజల ఆరోగ్యంలోనూ కోళ్ల పరిశ్రమ ముఖ్య భూమిక వహిస్తోందన్నారు. కోళ్ల రైతులు వ్యాక్సినేషన్ వైద్యులతోపాటు స్థానిక పశువైద్యులతో సన్నిహితంగా ఉంటూ కోళ్ల పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ, చిన్న పొరపాట్లకు సైతం తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో విపరీత ప్రచారం పౌల్ట్రీరంగంపై పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చల్లపల్లిలో చికెన్, ఎగ్ మేళా గురించి తెలుసుకుని ఇతర జిల్లాల్లోనూ నిర్వహణకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ శర్మిష్ట మాట్లాడుతూ, అపోహలు నమ్మి పౌష్టికాహారాన్ని ప్రజలు దూరం చేసుకోవద్దని తెలిపారు. బర్డ్ ఫ్లూ అనేది బర్డ్స్‌కు మాత్రమే వస్తుంది కానీ, మనిషికి రాదనీ, ఇప్పటివరకూ వచ్చినట్లు దాఖలాలు లేవన్నారు. జిల్లాలో ఇప్పటివరకూ బర్డ్ ఫ్లూ కేసులు 19002 నమోదు కాలేదని తెలిపారు. కోళ్ల పెంపకందారులు పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటుచేయాలనీ, పనిచేసేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. చికెన్ తినేటప్పుడు ఆఫ్ బాయిల్డ్ చికెన్ తినకుండా పూర్తిగా నిర్దిష్టమైన వేడిలో వండి తింటే ఎలాంటి ప్రమాదం లేదన్నారు. ఆర్డీవో స్వాతి మాట్లాడుతూ, బర్డ్ ఫ్లూ పై ఎలాంటి అపోహలు అవసరం లేదనీ, చికెన్, కోడిగుడ్లను ధైర్యంగా తినవచ్చని సూచించారు. పౌల్ట్రీ అసోసియేషన్ నాయకులు మాలెంపాటి కాంచనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, పౌల్ట్రీరంగ నిపుణులు డాక్టర్ సోమిరెడ్డి, డాక్టర్ సుజిని, అసోసియేషన్ నాయకులు వి. బాలకృష్ణలు ప్రసంగించగా, డీడీలు డాక్టర్ నాగభూషణం, డాక్టర్ శ్రీనివాస్, ఏడీలు డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ నందకిషోర్, డీటీ శ్రీలత, మండల పశువైద్యాధికారి డాక్టర్ పి.మనోజ్ఞతో పాటు పౌల్ట్రీరంగ ప్రముకులు, కోళ్ల రైతులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. చికెన్, ఎగ్ మేళా బర్డ్ ఫ్లూ పై ప్రజల్లో అపోహలు తొలగించేందుకు చికెన్, ఎగ్ మేళాను నిర్వహించారు. సమావేశానికి విచ్చేసిన అధికారులతో పాటు పౌల్ట్రీరంగ పెద్దలు, కోళ్ల రైతులతోపాటు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి చికెన్, కోడిగుడ్లను తిన్నారు.

# తిరునాళ్లకు ముస్తాబైన సిలువగిరి పుణ్యక్షేత్రం






**నందిగామ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:** మండలం లోని సిలువుగరి గట్టుపై పరిశుద్ధ సిలువ గిరి పుణ్యక్షేత్ర తిరణాలకు ముస్తాబవుతుంది ఈనెల 21వ తేదీ నుండి మూడు రోజులపాటు తిరణాల మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు పరిశుద్ధ సిలువ గిరి పుణ్యక్షేత్ర రెవరెండ్ ఫాదర్ ఫెలోమెన్ రాజు తెలిపారు. ఈ మూడు రోజులపాటు జరిగే తిరణాలకు పలు ప్రాంతాల నుండి వచ్చే శ్రమ దిన దీక్షా స్వాములు భక్తులకు శిలువ గిరిలో అన్ని వసతులు సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఫెలో మెన్ రాజు తెలి పారు. మూడు రోజులు పాటు రాత్రిపూట జరిగే తిర్నాలలో పలు ప్రాంతాల రెవరెండ్ ఫాదర్లచే సమిష్టి బలి పూజలు క్రీస్తు ప్రార్ధనలు స్వస్థత సభలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు దావీదు విజయం నాటికలు కార్యక్రమాలు జరుగుతాయని ఈ తిరణాల భక్తులు పాల్గొని క్రీస్తు కృపకు పాత్రులు కావాలని రాజు తెలిపారు.

# పెన్ ఆధ్వర్యంలోని ఉత్తర భారత రాష్ట్రాల అధ్యయన పర్యటన




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మారుతున్న జర్నలిజం.. సమకాలీన పరిస్థితులపై 'పెన్ ' ఆధ్వర్యంలో 10 రోజుల పాటు పాత్రికేయబృందం ఉత్తరభారత రాష్ట్రాల పర్యటన నిర్వహిస్తున్నారు.పర్యటనలో బాగంగా ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, హర్యాన, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. చారిత్రక, సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక అంశాలపై తమ అధ్యయనాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా విభిన్న రీతుల సంస్కృతులు, సంప్రదాయాలు వంటి అంశాలను అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా ఆరావళి పర్వత శ్రేణులలో పాండవుల వనవాస కాలంలో వారిచే పూజలందుకున్న పురాతన మహాకాళి అమ్మవారి ఆలయ రాజస్థానీ సాంప్రదాయం అబ్బురపరిచింది. ఆలయ ప్రధాన నిర్వాహక స్వామీజీ ప్రేమ్ జీ తమ ట్రస్ట్ ప్రతినిధి ఛందమాల్ అగర్వాల్ లు మాట్లాడుతూ ఆలయ విశిష్టత, అమ్మవారి వైభవం కళ్ళకు కట్టినట్లు వివరించారు. అదే గ్రామం అమర్ సర్ పరిసర ప్రాంతాలలో విస్తరించిన పలు ఆధ్యాత్మిక కేంద్రాల్లో స్వామీజీల ఆధ్యాత్మికత, సనాతన సంస్కృతి, తపశక్తి కలిగిన పలువురు యోగులు పుణ్య మూర్తుల జీవన శైలిని ప్రతిబింబించేలా స్వామీజీలు ఆధ్యాత్మిక తీరుతెన్నులను పాత్రికేయుల బృందానికి వివరించారు.ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ వివిధ జిల్లాలనుంచి అధిక సంఖ్యలో పాత్రికేయుల పాల్గొన్నారు. ప్రధానంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) రాష్ట్ర సంఘ నేతలు బడే ప్రభాకర్, నాగనబోయిన నాగేశ్వరరావు, సింహాద్రి కృష్ణ ప్రసాద్, తాడి రంగారావు,అప్పలబత్తుల శివ కేశవరావు (శివశ్రీ) బద్దం సుమాలత, లేబాక నాగేశ్వరరావు, రాజనాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# యజమాని సంతక నిబంధన తొలగించాలి




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మంది పైగా కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారని జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి పంచకర్ల రంగారావు అన్నారు. బుధవారం అవనిగడ్డ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కౌలు రైతుల రక్షణ చట్టాన్ని గత ప్రభుత్వం రద్దుచేసి యజమాని సంతకం నిబంధన విధించడంతో కౌలు రైతు లు కు కార్డు రావడం తగ్గిపోయిందని అన్నారు. నేడు వ్యవసాయంలో కౌలు రైతులదే ప్రధాన పాత్ర అని డెల్టా ప్రాంతంలో 70 శాతం కౌలు రైతులు ఉన్నారని రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మంది పైగా కవులు రైతులు ఎండనక వాననక ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేస్తున్నారని అన్నారు. కౌలు రైతులకు గిట్టుబాటు ధర అంతంత మాత్రమేనని యజమాని సంతకం నిబంధన తొలగించాలని కోరుతూ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాలకు ఎమ్మెల్సీగా ఉన్న కె ఎస్ లక్ష్మణరావు అన్ని సందర్భాల్లోనూ అండగా ఉన్నారన్నారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం చట్టాన్ని మారుస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన నేటి వరకు చట్టం గురించి ఏమీ మాట్లాడటం లేదని ప్రభుత్వం తో చట్టం మార్చాలని జరిగిన రాయబార కార్యక్రమంలో ఆందోళనలో లక్ష్మణరావు ఎంతో అండగా నిలిచారని ఇదే కాకుండా కవులు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సదుపాయాలు కౌలు రైతులకు వర్తింపజేయాలని అటు శాసనమండలిలో కృష్ణ గుంటూరు పరిషత్ సమావేశాల్లో వెలిగెత్తి సాటిన విషయాలను గుర్తు చేశారు రైతాంగ పోరాటానికి అతీతంగా కౌలు రైతులు. రైతులు. వ్యవసాయ కార్మికులు కార్మిక సమస్యలపై నిరంతరం మాట్లాడే వ్యక్తి అన్నారు. శాసనమండలిలో మన గురించి పోరాడే మన లక్ష్మణరావుని గెలిపించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. కావున కవులు రైతులందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో లక్ష్మణరావుని గెలిపించుకోవడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. ఆయన వెంట జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణలో స్వచ్ఛంద సేవాసంస్థల పాత్ర ప్రశంసనీయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా సముద్ర తీరంలో పరిశుభ్రతను బాధ్యతగా చేపట్టిన దక్షిణ కొరియా కేంద్రంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సేవాసంస్థ ఏఎస్ఈజెడ్ కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం ఉదయం సంస్థ ప్రతినిధులు వాలంటీర్లతో కలిసి మంగినపూడి బీచ్ తీరంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. సముద్ర తీరంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను ఏరి శుభ్రం చేశారు. ఈ నేపథ్యంలో సంస్థ ప్రతినిధులు సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ను కలిసి సంస్థ లక్ష్యాలను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా నదులు, సముద్ర తీరాలలో కాలుష్య రహితానికి సంస్థ చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు.పర్యాటకశాఖ జిల్లా అధికారి జి.రామలక్ష్మణరావు, సంస్థ ప్రతినిధులు విలియం, ప్రేమ్ కుమార్, దక్షిణ కొరియా విశ్వవిద్యాలయ విద్యార్థులు తదితరులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

### “గ్రామీణ భారత మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ 2025”కు

# పోటెత్తిన మహిళలు

**ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన స్టాల్స్ మహిళలతో రద్దీ**

**ఆదివారంతో ముగియనున్న గ్రామీణ భారత్ మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ 2025**

**ఇప్పటి వరకు రూ.35 లక్షల ఆదాయం**
**10 వేల మంది సందర్శన**

**నాబార్డు డీజీఎం మురారీ మోహన్ బెహ్రా**

**విజయవాడ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన “గ్రామీణ భారత మహోత్సవం – ఆంధ్రప్రదేశ్ 2025” ను ఈ నెల 14 న మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ప్రారంభించడం జరిగిందని నాబార్డు డీజీఎం మురారీ మోహన్ బెహ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ భారతదేశ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటైన ఈ ప్రదర్శనను ఇప్పటి వరకు 10 వేల మంది సందర్శించగా వివిధ వస్తువుల కొనుగోళ్ల ద్వారా రూ.35లక్షల ఆదాయం వచ్చిందన్నారు. నగర ప్రజలతో పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వివిధ రాష్ట్రాల నుంచి ఏర్పాటైన కళాఖండాలు, వస్త్రాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. దేశంలోనే వివిధ రాష్ట్రాల నుంచి నైపుణ్యం కలిగిన చేనేత, హస్త కళాకారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులు ఇందులో ప్రదర్శిస్తున్నారన్నారు.. గ్రామీణ భారతదేశ అభివృద్ధి కోసం నాబార్డు చేస్తున్న సమగ్ర కృషిని నగర ప్రజలు మరింత ఆదరించాలన్నారు. ఈ రాష్ట్ర స్థాయి ప్రదర్శన ఈనెల 24 (ఆదివారం) తో ముగియనున్నదని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రదర్శనలో రాష్ట్ర సాంప్రదాయ హస్తకళల్లో మంగళగిరి పట్టు, ఉప్పాడ, పొందూరు ఖద్దరు, తెలంగాణ ప్రత్యేకతలైన నారాయణపేట సిల్క్ & కాటన్ చీరలు ఉన్నాయన్నారు. అలాగే శ్రీకాకుళంలోని సిక్కోలు కాటన్ చీరలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుపతికి చెందిన బాలాజీ హస్త కళలు, ధర్మవరం పట్టు చీరలు, శ్రీ బాలాజీ కాటన్ సిల్క్, కొండపల్లి, ఏటికొప్పాక వంటి సంప్రదాయ కళాఖండాలతో పాటు, తమిళనాడు నుండి ప్రత్యేకంగా వచ్చిన నవసారిగై ఓఎఫ్సీవో పట్టు చీరలు కూడా ఈ ప్రదర్శనలో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు.

# గ్రామాల వారీ జాబితాలతోనే క్షేత్ర స్థాయికి వెళ్లాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గ్రామాల వారీ జాబితాలతోనే క్షేత్రస్థాయికి వెళ్లాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ కూటమి నాయకులతో ప్రచారం తీరుపై సమీక్ష నిర్వహించారు. ప్రణాళికతో గ్రామాల్లో ఉన్న ప్రతి ఓటరును కలవటంతో పాటు, ఇతర గ్రామాల నుంచి పోలింగ్ రోజు వచ్చే వారి జాబితా తయారు చేయాలని సూచించారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, శోభిల ఏడుకొండలు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు దాసినేని శ్రీను, నియోజకవర్గ ఎస్సీ నాయకులు కర్రా సుధాకర్, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, టీడీపీ అవనిగడ్డ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు మండలి రామ్మోహనరావు, బండే రాఘవ, లుక్కా పిచ్చియ్య, కొల్లూరి వాసు, మేడికొండ విజయ్, గుగ్గిలం శ్యాంకుమార్, కొల్లూరి ఇమ్మానియేల్, భోగిరెడ్డి బుజ్జిబాబు, అన్నపరెడ్డి రాందాస్, కటికల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుడివాడలో విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సు

**గుడివాడ, మేజర్ న్యూస్:** జిల్లా మాజీ షేషన్ జడ్జి విక్టర్ ఇమ్మానియేలు నేతృత్వంలో గుడివాడ డివిజన్ పరిధిలోని పెదపారుపూడి, బాపులపాడు, ఉంగుటూరు మండలాలతో పాటు, గుడివాడ, కైకలూరు నియోజకవర్గాల్లో విద్యుత్ వినియోగదారులకు అదాలత్, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం వేదిక శ్రీ ఫంక్షన్ హాల్, డి. వి. యస్. కాంప్లెక్స్, 4వ ఫ్లోర్, ఏలూరు రోడ్, గుడివాడలో గురువారం ఉదయం 10:30 నుండి 1:30 వరకు జరుగుతుంద న్నారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. బి. శ్రీనివాసరావు తెలిపారు. డివిజన్ పరిధిలోని విద్యుత్ సరఫరాలో లోపాలు, నియంత్రికల మంజూరు, విద్యుత్ బిల్లుల సమస్యలలో ఓల్టేజ్ ఇబ్బందులు తదితరాలపై ఈ సదస్సులోపరిష్కారం పొందవచ్చాన్నారు. విద్యుత్ వినియోగదారులు వారియొక్క పరిష్కారం కాని విద్యుత్ సమస్యలను వ్రాతపూర్వక ఫిర్యాదు ద్వారా తెలియపరచి పరిష్కరించుకోవలసిందిగా గుడివాడ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు

## సచివాలయం ఎంప్లాయీస్ వేల్ఫేర్ అసోసియేషన్ క్యాలండర్ అవిష్కరించిన ఆర్డీవో, డీయస్పీ, కమిషనర్



**గుడివాడ, మేజర్ న్యూస్ :** విలేజ్, వార్డు సచివాలయం గుడివాడ ఎంప్లాయీస్ వేల్ఫేర్ అసోసియేషన్వే నూతనంగా ఎన్నికైన సభ్యుల ఆధ్వర్యంలో 2025 క్యాలండర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని గుడివాడ రెవెన్యూ డివిజన్ అధికారి, బాలసుబ్రహ్మణ్యం, డివిజనల్ పోలీసు అధికారి దీరజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావులు అన్నారు. బుధవారం స్థానిక ఆర్డివో, మున్సిపల్ కార్యాలయలలో ఎంప్లాయీస్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలండర్ను ఆర్డివో బాలసుబ్రహ్మణ్యం, కమిషనర్ శ్రీనివాసరావులు అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చాట్రగడ్డ రాజు, కార్యదర్శి జి.శంకరరావు, ట్రెజరీలు పి.రవికుమార్, పి.రోజా, వైస్ ప్రసిడెంట్లు కొడాలి సునీత, కె. మనోజ్కుమార్, జి. గణేష్, జాయింట్ సెక్రటరీలు నాగరాజు, డి. బేబీదుర్గ, కె. భారతీ, కె. వినీల, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉచిత కంటి వైద్య శిబిరం



**పెడన, మేజర్ న్యూస్ :** శుక్రవారం ఉదయం 9 గంటల నుండి ఉచిత కంటి వైద్య శిబిరం పడమట వీధిలో గల శ్రీ విఘ్నేశ్వర ప్రార్ధన మందిరం లో నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నట్లు ఆ సంస్థ సభ్యులు తెలిపారు. ఈ మేరకుఈ ది సర్వో దయ వీవర్స్ సొసైటీ లో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావే శంలో పలువురు మాట్లాడుతూ ది 21-02-2025 శుక్రవారం పెడనలో పడమటి వీధి శ్రీ విఘ్నేశ్వర ప్రార్ధన మందిరంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కృష్ణా జిల్లా వారు నిర్వహించే ఉచిత నేత్ర చికిత్సా శిభిరం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమము శంకర్ నేత్రాలయం గుంటూరు వారి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించబడనని పేర్కొన్నారు. శుక్లాలకు సంబం ధించిన ఆపరేషన్లు ఉచితంగా చేస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫెడరేష న్ నాయకులు పిచ్చుక ఫణి కుమార్, కట్టా హేమసుందరం, ఆకురాతి జనార్ధన రావు, తాళ్ల బాలాజీ, బళ్ళ సాంబశివరావు, తదితరులు ఉన్నారు.

## జన్మదిన వేడుకలలో పలువురు ప్రముఖులు

**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** జన్మదిన వేడుకలలో పలువురు ప్రముఖులు హాజరయ్యారు. బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేట గ్రామానికి చెందిన బడుగు రఘు వంశీ కుమార్తె తొలి జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక విజయలక్ష్మి కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కుటుంబ సమేతంగా హాజరై చిన్నారిని ఆశీర్వదించి దీవించారు. ఈ జన్మదిన వేడుకలలో గుడివాడ శాసనసభ్యులు వెనిగళ్ళ రాము, ఆర్టీసీ చైర్మన్ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తనయుడు అనుదీప్, పెడన నియోజకవర్గం నాయకులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

